గోదావరి తీరం.. పురాతన క్షేత్రాలకు హారం

తెలంగాణ పుణ్యక్షేత్రాలు

వేములవాడ రాజరాజేశ్వర స్వామి

- ఇది శైవ క్షేత్రం
- దీనికి మరో పేరు దక్షిణ కాశీ/బెనారస్
- క్రీ.శ. 750-930 లో నిర్మాణం జరిగింది.
- వేములవాడను లెంబాల వాటిక, భాస్కర క్షేత్రం, హరిహర క్షేత్రం అని పిలుస్తారు.
- రాజరాజ నరేంద్రుని కాలంలో నిర్మించారు.

యాదగిరి గుట్ట

- ఇది యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉంది.
- దీన్ని ఋషుల ఆరాధన క్షేత్రం అంటారు.
- ఇక్కడ లక్ష్మీనరసింహ స్వామి కొలువై ఉన్నాడు. దీన్ని పునఃనిర్మించారు.

తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం

- ఖమ్మం జిల్లాలో ఉంది.
- ఖమ్మం జిల్లాలో ఆకేరు, మున్నేరు, బుగ్గేరు నదులు కలిసే ప్రాంతంలో నెలకొని ఉంది.
- హిందూ వాస్తు శైలి
- ప్రధాన దేవత పార్వతి.

ధర్మపురి

- ప్రదేశం -జగిత్యాల
- ధర్మపురి గోదావరి నదీ తీరాన జగిత్యాలకు దగ్గరగా ఉన్న పుణ్యక్షేత్రం.
- గోదావరి తీరాన వెలసిన పుణ్య క్షేత్రాల్లో ఇది అతి పురాతనమైంది.
- లక్ష్మీ నరసింహస్వామి యోగ, ఉగ్ర రూపాల్లో కొలువుండటం దీని ప్రత్యేకత.

సిరిసిల్ల శైవక్షేత్రం

- ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలం, సిరిచెల్మ గ్రామంలో ఉంది.
- మల్లికార్జున స్వామి కొలువై ఉన్నాడు.
- రాజ రాజ నరేంద్రుడి కాలంలో నిర్మించారు.

ఏడుపాయల దుర్గాభవాని గుడి

- ఇది మెదక్ జిల్లా, పాపన్నపేట మండలంలో ఉంది.
- ఇక్కడ మంజీరా నది ఏడు పాయలుగా చీలిపోయింది.
- దుర్గ పుట్టిన ప్రదేశం- పెద్దగట్టు సొరంగం.

వెలుగొండ తుంబురనాథ దేవాలయం

- ఉమ్మడి మెదక్‌లోని వెలుగొండలో నెలకొన్నది.
- తుంబురనాథుడు సంగీత దేవుడు.
- దీన్ని రాష్ట్రకూటులు నిర్మించారు.

ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం

- హనుమకొండ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఐనవోలు గ్రామంలో ఉంది.
- కాకతీయులు నిర్మించారు.
- భోగి పండుగ రోజు (జనవరిలో) జాతర మొదలవుతుంది.

మన్యంకొండ దేవాలయం

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది.
- ఈ దేవాలయం రెండో తిరుపతిగా పేరు గాంచింది.
- ఇక్కడ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఉంది.

కేథలిక్ చర్చ్

- మెదక్ జిల్లాలో ఉంది.
- ఆసియా ఖండంలో అతి పెద్దది.
- దీని నిర్మాణంలో చార్లెస్ వాకర్ పోన్నెట్ (1924) ముఖ్య పాత్ర పోషించారు.
- వాటికన్ సిటీ చర్చి తర్వాత రెండో పెద్దది.
- దీని నిర్మాణంలో తెల్లని గ్రానైట్ ఉపయోగించారు.
- ఎత్తు 173 అడుగులు ఉంటుంది.

ఖిల్లా రామాలయం

- నిజామాబాద్ జిల్లాలో ఉంది.
- రాష్ట్ర కూటులు నిర్మించారు.
- ఈ రామాలయంలో సమర్థ రామదాసు నిర్మించిన బడే రామాలయం మరో ఆకర్షణ.
- 16వ శతాబ్దంలో నిర్మించినట్లు చారిత్రక కథనం. ఈ ఆలయాన్ని నిర్మించినా ఏ విగ్రహమూ ఏర్పాటు చేయలేదు.
- 1949, జూలైలో గజవాడ చిన్నయ్య గుప్త నేతృత్వంలో గ్రామస్థులు జైపూర్ నుంచి సీతారాముల పాలరాతి విగ్రహాలు తెప్పించి ప్రతిష్ఠించారు.

కిచ్‌పల్లి రామాలయం

- దీన్ని విజయనగర రాజులు 1600 సం.లో నిర్మించారు.
- ద్రావిడ శైలిలో నిర్మాణం జరిగింది.
- ఎదురుగా చెరువు, మధ్యలో మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

అలంపూర్ దేవాలయాలు

- గద్వాల జోగులాంబ జిల్లా తుంగభద్రనది ఒడ్డున ఉంది.
- ఇక్కడ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర, నవబ్రహ్మ ఆలయాలు నెలకొని ఉన్నాయి.
- చాళుక్యుల కాలంలో 7, 8 శతాబ్దాల్లో నిర్మించారు.



కంతేశ్వర్

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉంది.
- శివాలయం/నీలకంఠ
- రెండో శాతకర్ణి ఈ ఆలయం నిర్మించాడు.
- ఇక్కడ రథసప్తమి పండుగ నిర్వహిస్తారు.

సిర్పనగండ్ల దేవాలయం

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వంగూరి మండలంలో ఉంది.
- అపర భద్రాద్రి అనే మరో పేరు కలదు.
- సీతారామచంద్ర స్వామి దేవాలయం ఉంది.

పర్యాటక కేంద్రాలు



చార్మినార్

- 1591లో మహ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించాడు.
- దీని ఎత్తు 56 మీటర్లు.
- నిర్మాణ శైలి-ఇస్లామిక్ ఆర్కిటెక్చర్

మక్కా మసీదు

- 1694లో నిర్మించారు.
- ఎత్తు 23 మీటర్లు.
- ఇస్లామిక్ శైలిలో ఉంటుంది.
- మహ్మద్ కులీ కుతుబ్ షా దీని నిర్మాణం ప్రారంభించాడు.
- ఔరంగజేబ్ మక్కా మసీదు నిర్మాణం పూర్తి చేశాడు.

చౌమహల్లా ప్యాలెస్

- 1750లో సలాబత్ ప్రారంభించాడు.
- అష్టలుద్దౌలా దీని నిర్మాణాన్ని పూర్తి చేశాడు.
- 2010లో యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చారు.

కాకతీయ కళా తోరణం

- దీనికి మరో పేరు ఉమ్మడి వరంగల్ ద్వారం
- ఇక్కడ స్వయంభూ దేవాలయం ఉంది.
- ఈ దేవాలయం గణపతి దేవుడు 12వ శతాబ్దంలో నిర్మించాడు.

వేయి స్తంభాల గుడి

- రుద్రదేవుడు/ప్రతాపరుద్రుడు 1163లో నిర్మించాడు.
- ఇది హిందూ దేవాలయం.
- దీనికి పైపులైను ద్వారా భద్రకాళి చెరువు నుంచి నీటి సదుపాయం అందించారు.

సరస్వతి దేవి ఆలయం

- ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఉంది.
- ఇక్కడ ఉన్న సరస్వతి 'జ్ఞాన సరస్వతి'
- ఇలాంటి దేవాలయం జమ్ముకశ్మీర్ రాష్ట్రంలో కూడా ఉంది.
- దేశంలో రెండుచోట్లనే ఈ ఆలయాలు ఉన్నాయి.

శామీర్‌పేట సరస్సు

- సికింద్రాబాద్‌కు ఉత్తరాన 24 కి.మీ దూరంలో ఉంది.
- దీనికి దగ్గరలో బిట్స్ పిలానీ, జవహర్ జింకల పార్కు ఉన్నాయి.
- 19వ శతాబ్దంలో నిజాం కాలంలో నిర్మించారు.
- వరదలను నివారించడానికి ఈ సరస్సును మూసీతో అనుసంధానించారు.
- పిక్నిక్ స్పాట్‌గా అభివృద్ధి చెందుతుంది.

సీతారామ చంద్ర దేవాలయం

- 17వ శతాబ్దంలో కంచర్ల గోపన్న/భక్తరామదాసు నిర్మించారు.
- ఇది భద్రాచలంలో ఉంది.
- అబుల్ హసన్ తానీషా కాలంలో నిర్మాణం జరిగింది.

అలీసాగర్ రిజర్వాయర్

- ఇది నిజామాబాద్ జిల్లాకు 13 కి.మీ దూరంలో ఉంది.
- ఎడపల్లి మండలం, ధానాకలాన్ గ్రామంలో ఉంది. దీన్ని 1930లో నిజాం పరిపాలనలో ఏర్పాటు చేశారు.
- నిజాంసాగర్ నుంచి వచ్చే ప్రధాన కాల్వ ద్వారా అలీసాగర్ జలాశయంలోకి నీరు వస్తుంది.
- జింకల పార్కు, ట్రెక్కింగ్, జలక్రీడల సదుపాయాలు ఉండటం అదనపు ఆకర్షణగా నిలుస్తుంది.
- బోటింగ్ సదుపాయం కలిగి టూరిస్టులను విశేషంగా ఆకర్షిస్తుంది.

హుస్సేన్ సాగర్

- 1562లో ఇబ్రహీం కులీ కుతుబ్ షా నిర్మించాడు.
- గౌతమ బుద్ధ విగ్రహం 1992, ఏప్రిల్ 12న హుస్సేన్ సాగర్ మధ్యలో ప్రతిష్ఠించారు.
- బుద్ధ విగ్రహం ఎత్తు 18 మీటర్లు ఉంది.

బుద్ధపూర్ణిమ ప్రాజెక్ట్

- ఎన్‌టీ రామారావు 1985లో ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించారు.
- హుస్సేన్‌సాగర్ మధ్యలో ప్రతిష్ఠించారు.
- ఎస్ఎం గణపతి స్తపతి దీని రూపశిల్పి. ఎత్తు 18 మీటర్లు.

గోల్కొండ కోట

- దీన్ని గతంలో గొల్లకొండ అని పిలిచేవారు.
- గోల్కొండ ఫోర్ట్ హైదరాబాద్‌కు పశ్చిమంగా 11 కి.మీ దూరంలో ఉంది.
- 1687లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ ఆక్రమించాడు.

బిర్లామందిర్

- ఇది హిందూ దేవాలయం.
- దీని ఎత్తు 85 మీటర్లు.
- స్వామి రంగనాథ రామకృష్ణ మిషన్ 1976లో ఈ ఆలయాన్ని నిర్మించారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్

- నల్లగొండ జిల్లాలో కృష్ణా నదిపై నిర్మించారు.
- జవహర్‌లాల్ నెహ్రూ 1955, డిసెంబర్ 10న శంకుస్థాపన చేశారు.



హైకోర్టు పరీక్షల ప్రత్యేకం

రామప్ప గుడి

- దీనికి గల మరో పేరు రామలింగేశ్వర దేవాలయం.
- వరంగల్ జిల్లాకు 77 కి.మీ దూరంలో ఉంది.
- గణపతి దేవుడి కాలంలో రేచర్ల రుద్రుడు 1213లో నిర్మించాడు.

పిల్లల మర్రి

- మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది.
- మూడు ఎకరాల విస్తీర్ణంలో ఆక్రమించింది.
- మహబూబ్‌నగర్ పట్టణం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది.

భువనగిరి కోట

- భువనగిరి పట్టణానికి 608 మీటర్ల ఎత్తులో ఉంది.
- 10వ శతాబ్దంలో పశ్చిమ చాళుక్య పాలకుడు త్రిభువన మల్ల విక్రమాదిత్య-4 నిర్మించాడు. అందువల్ల దీన్ని త్రిభువనగిరి అంటారు. ఈ కోటపై బలహిస్సార్ లేదా సైట్‌డెల్ వంటి ప్రాంతాలు చూడవచ్చు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఐడీబీఐలో ఖాళీలు..

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 650
- **పోస్టులు:** జూనియర్ అసిస్టెంట్ మేనేజర్
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ ప్రావీణ్యం, లోకల్ లాంగ్వేజ్ పరిజ్ఞానం. డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 12
- **వెబ్‌సైట్:** https://www.idbibank.in

ఐసీఎంఆర్‌లో...

ఐసీఎంఆర్- రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ ఎన్ఈ రీజియన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** ఎల్‌డీసీ, యూడీసీ, టెక్నీషియన్, ల్యాబ్ అటెండెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** https://rmrcne.org.in

ఎంపీహెచ్ కోర్సు..

మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సు (ఎంపీహెచ్)లో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సు:** మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఎంపీహెచ్)
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు (నాలుగు సెమిస్టర్లు)
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత. గరిష్ఠ వయోపరిమితి లేదు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 3
- **వెబ్‌సైట్:** http://www.knruhs.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

ఫిబ్రవరి 24 తరువాయి

40. సేవ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో సమైక్య సభ జరుగుతుండగా 'జై తెలంగాణ' అని నినదించిన కానిస్టేబుల్ పేరు?
1) ఏడు కొండలు
2) వేంకటేశ్వర రావు
3) శ్రీనివాస్ 4) దస్తగిరి

41. మొక్క వయస్సు దేని ద్వారా కనుగొంటారు?
1) మొక్క పొడవు
2) ఫలాలు, పుష్పాలు
3) వార్షిక వలయాలను లెక్కించడం ద్వారా
4) మొక్క పొడవు లేదా వైశాల్యం

42. తెగిన భాగాల పునరుత్పత్తికి, అంటుకట్టడానికి ఉపయోగపడే కణ విభజన ఏది?
1) సమవిభజన
2) క్షయకరణ విభజన-1
3) క్షయకరణ విభజన-2
4) 2 లేదా 3

43. ద్వినామీకరణ అంటే?
1) ఒక జీవికి రెండు సార్లు పేరు పెట్టడం
2) జాతి నామం, ప్రజాతి నామం ఉండటం
3) శాస్త్రీయ, అశాస్త్రీయ నామాలుండటం
4) జీవి రెండు దశలను వివరించడం

44. కొబ్బరిలో తినగలిగే భాగం?
1) ఫలకవచం 2) అంకురచ్ఛదం
3) పుష్పాసనం 4) మధ్య ఫలకవచం

45. పైత్యరస వర్ణకాలు ఏ విధంగా ఏర్పడతాయి?
1) ఎర్రరక్త కణాల విచ్ఛిత్తిలో
2) తెల్లరక్త కణాల విచ్ఛిత్తిలో
3) తెల్లరక్త కణాలు ఏర్పడటంలో
4) ఎర్రరక్త కణాలు ఏర్పడటంలో

46. క్షీరదాల ఎర్రరక్త కణాలు ఏ విధంగా ఉంటాయి?
1) కేంద్రకం కలిగి, ద్వికుంభాకారం
2) కేంద్రం కలిగి, ద్విపుటాకారం
3) కేంద్రకం లేకుండా, ద్వికుంభాకారం
4) కేంద్రకం లేకుండా, ద్విపుటాకారం

47. డయాస్టెమా అంటే?
1) రదనికలు లోపించగా ఏర్పడిన ఖాళీ ప్రదేశం
2) కుంతకాలు లోపించగా ఏర్పడిన ఖాళీ ప్రదేశం
3) చర్వణకాలు లోపించగా ఏర్పడిన ఖాళీ ప్రదేశం
4) అగ్రచర్వణకాలు లోపించగా ఏర్పడిన ఖాళీ ప్రదేశం

48. శిలీంధ్రం నుంచి లభించే ఎర్గాట్ అనే ఆల్కలాయిడ్ ఏ విధంగా ఉపయోగపడుతుంది?
1) అధికరక్త పోటును తగ్గించే ఔషధంగా
2) శిశుజననంలో రక్త స్రావాన్ని అరికట్టే ఔషధంగా
3) నొప్పి నివారణ ఔషధంగా
4) మధుమేహ నివారణ ఔషధంగా

49. గుండెపోటు సమయంలో రక్త నాళాలపై పనిచేసే ఏ రసాయనం కలిగిన ఔషధాన్ని రోగి నాలుక కింద ఉంచుతారు?
1) నైట్రోగ్లిజరిన్
2) ట్రైనైట్రోటోలిన్
3) పొటాషియం గ్లిజరైడ్
4) సోడియం సల్ఫేట్

50. పైత్యరసం విధి కానిది?
1) కొవ్వులను కొవ్వు ఆమ్లాలుగా మార్చడం
2) ఆహారాన్ని ఆమ్లస్థితిలోకి మార్చడం
3) కొవ్వుల ఎమల్సీకరణ
4) ప్యూరిఫికేషన్ నుంచి కాపాడటం

51. సంపూర్ణాంతర పరావర్తనం చెందే సందర్భం?
1) కాంతి గాజు నుంచి వజ్రంలోకి ప్రవేశించేప్పుడు
2) కాంతి వజ్రం నుంచి గాజులోకి ప్రవేశించేప్పుడు
3) కాంతి గాలి నుంచి నీటిలోకి ప్రవేశించేప్పుడు
4) కాంతి నీటి నుంచి గాజులోకి ప్రవేశించేప్పుడు

52. శాశ్వత అయస్కాంతాల తయారీలో ఉపయోగించేది?
1) ఫెర్రో అయస్కాంత పదార్థం
2) డయా అయస్కాంత పదార్థం
3) యాంటీ-ఫెర్రో అయస్కాంత పదార్థం
4) పైవన్నీ

53. ఆడవారి గొంతు, మగవారి గొంతుకంటే కీచుగా ఉండటానికి కారణం?
1) అధిక పౌనఃపున్యం
2) అధిక కంపన పరిమితి
3) అల్ప పౌనఃపున్యం
4) బలమైన స్వరపేటిక

54. డెసిబల్ దేనికి ప్రమాణం?

తెలంగాణలో గోండ్వానా శిలలు ఎక్కువగా ఉన్న జిల్లాలు?



55. రాకెట్ ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?
1) శక్తి నితత్వ నియమం
2) బెర్నౌలీ సిద్ధాంతం
3) అవోగాడ్రో సిద్ధాంతం
4) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం

56. నీటి శాశ్వత కాఠిన్యత కింది పద్ధతుల్లో తొలగిస్తారు?
1) చాకలి సోడా కలపడం వల్ల
2) అయాన్ వినిమయ పద్ధతి
3) పర్‌మ్యూటేటివ్ పద్ధతి
4) పైవన్నీ

57. వాటర్ గ్యాస్ ఏ వాయు మిశ్రమం?
1) కార్బన్, నైట్రోజన్
2) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
3) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
4) కార్బన్‌డైయాక్సైడ్, నైట్రోజన్

58. కొవ్వులు, నూనెలు ఆక్సీకరణం చెందితే కలిగే మార్పు?
1) అవి చెడిపోతాయి, సువాసన ఇస్తాయి
2) మేలైన రుచి కలవిగా మారుతాయి
3) అవి చెడిపోతాయి, వాటి రుచి, వాసన మారుతుంది
4) ప్రభావితం కావు

59. కింది వాటిలో కార్బన్ మోతాదు అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. పోత ఇనుము బి. చేత ఇనుము
సి. ఉక్కు
1) ఎ, బి, సి 2) బి, ఎ, సి
3) సి, బి, ఎ 4) ఎ, సి, బి

60. మాటలను ఆర్పడానికి నీరు మంచిది. ఇందుకు కారణం?
ఎ. నీటి విశిష్టోష్ణం ఎక్కువ
బి. మండుతున్న పదార్థాల చుట్టూ నీటి ఆవిరి ఆవరించి వాటికి గాలి సరఫరాను నిలిపివేస్తుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) రెండూ కావు

61. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోగల శక్తిని ఏమంటారు?
1) రిలయబిలిటీ 2) గతిశక్తి
3) సామర్థ్యం 4) సహజశక్తి

62. విపత్తు తీవ్రతను తగ్గించే వ్యూహం?
1) ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయడం
2) సామర్థ్య నిర్మాణం చేయడం
3) పునరావాస కార్యకలాపాలు చేపట్టడం
4) పైవన్నీ

63. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఏ సంవత్సరం అమల్లోకి వచ్చింది?
1) 2005, సెప్టెంబర్ 27
2) 2006, సెప్టెంబర్ 27
3) 2008, సెప్టెంబర్ 28
4) 2010, జనవరి 26

64. కింది వాటిలో ఏది రికవరీ చర్యలు?
ఎ. పునరావాసం బి. పునర్నిర్మాణం
సి. వెతకడం డి. రక్షించడం
ఇ. సహాయక చర్యలు
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, డి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

65. SLAR.... అంటే?
1) Side Looking Airborn Radar
2) Side Looking Aerial Radar
3) Side Living Airborn Radar
4) Sonar Looking Airborn Radar

66. భూకంపాలు, అగ్ని పర్వతాలు దేనితో సహ సంబంధాన్ని కలిగి ఉంటాయి?
1) ముడుత, భ్రంశం చెందిన ప్రాంతం
2) అగాధ సముద్ర మైదానం
3) పీఠభూమి ప్రాంతం
4) సముద్ర తీర ప్రాంతం

67. 'సునామీ' ఏ భాష నుంచి ఏర్పడింది?
1) చైనీస్ 2) జపనీస్
3) హిందీ 4) ఫ్రెంచి

68. ప్రపంచ విపత్తుల్లో వరదలు ఎంత శాతంగా ఉంటాయి?
1) 30 శాతం 2) 35 శాతం
3) 40 శాతం 4) 45 శాతం

69. భూకంపాల వల్ల పరిణామంలో సమ్మిళతమైనది?
1) కదలిక, నేల పగుళ్లు
2) భూ తాపాలు, హిమ ప్రవాహాలు
3) నేల భ్రమీకరణ 4) పైవన్నీ

70. ఇండియాలో కరువుల వల్ల కలిగే విపత్తులు అన్నీ వ్యవహారాల సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ?
1) గృహ మంత్రిత్వ శాఖ
2) వ్యవసాయ మంత్రిత్వ శాఖ
3) గ్రామీణ మంత్రిత్వ శాఖ
4) ఆర్థిక మంత్రిత్వ శాఖ

71. తెలంగాణ భౌగోళిక అంశాల గురించి సరైన వాక్యం?
1) తెలంగాణ దేశ భూవిస్తీర్ణంలో 3.41 శాతం విస్తరించి ఉంది
2) తెలంగాణ మొత్తం 33 జిల్లాలు ఉన్నాయి
3) విస్తీర్ణం దృష్ట్యా పెద్దజిల్లా నల్లగొండ, చిన్న జిల్లా హైదరాబాద్
4) పైవన్నీ

72. గోండ్వానా శిలలు ఎక్కువగా ఉన్న జిల్లాలు?
1) నిర్మల్, మంచిర్యాల
2) జగిత్యాల, పెద్దపల్లి
3) జయశంకర్ భూపాలపల్లి, ములుగు
4) పైవన్నీ

73. తెలంగాణలోని శీతోష్ణస్థితుల గురించి సరైన వాక్యం కానిది?
1) సగటు ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్
2) చలికాలంలో ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్
3) అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే జిల్లా ఆదిలాబాద్
4) అతి ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయ్యేది పెద్దపల్లి

74. ముదురు వర్ణం కలిగి అధిక వర్షపాతం, తేమ, అధిక ఉష్ణోగ్రత కలిగి ఉన్న ప్రాంతాల్లో ఏర్పడే మృత్తికలు?
1) లాటరైట్ మృత్తికలు
2) ఎర్రగడి నేలలు
3) నల్లరేగడి మృత్తికలు
4) ఒండ్రు మృత్తికలు

75. మంజీరా నది ప్రవహించే రాష్ట్రాలు?
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
3) కర్ణాటక 4) పైవన్నీ

76. జలాశయాలను కొత్తగా మార్చిన పేర్లతో జతపరచండి.
ఎ. అన్నవరం బ్యారేజ్ 1. సరస్వతి
బి. మేడిగడ్డ బ్యారేజ్ 2. లక్ష్మీ
సి. నంది మేడారం 3. నంది
డి. అనంతగిరి 4. అన్నపూర్ణ
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

77. తెలంగాణలోని ఎత్తిపోతల పథకాల గురించి సరికానిది గుర్తించండి.
1) రాష్ట్ర వ్యాప్తంగా 640 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి
2) అత్యధిక ఎత్తిపోతల పథకాలు ఖమ్మం జిల్లాలో ఉన్నాయి
3) అత్యల్పంగా వికారాబాద్ జిల్లాలో ఉన్నాయి
4) భద్రాద్రి కొత్తగూడెంలో 112 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి

78. ప్రస్తుతం తెలంగాణలోని జీవజాతులను జతపరచండి.
ఎ. మొక్కల జాతుల సంఖ్య 1. 2939
బి. పక్షి జాతుల సంఖ్య 2. 365
సి. క్షీరదాల జాతుల సంఖ్య 3. 103
డి. సరీసృప జాతులు 4. 28
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

79. యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ గురించి సరైనది గుర్తించండి.
1) ఇది నల్లగొండ జిల్లాలోని దామరచెర్ల గ్రామంలో ఉంది
2) దీనికి శంకుస్థాపన చేసిన సంవత్సరం 2015
3) దీని విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4000 మెగావాట్లు
4) పైవన్నీ

80. తెలంగాణలోని రహదారుల గురించి సరికాని వాక్యం?
1) తెలంగాణలో 3910 కిలోమీటర్ల విస్తీర్ణంలో జాతీయ రహదారులు ఉన్నాయి
2) తెలంగాణలోని జాతీయ రహదారుల సంఖ్య 25
3) అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లా నల్లగొండ
4) జాతీయ రహదారులు లేని జిల్లా సూర్యాపేట

81. డూన్‌లు ఏ శ్రేణుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) హిమాద్రి, ట్రాన్స్ హిమాలయ మండలం
2) హిమాద్రి, హిమాచల్
3) హిమాచల్, శివాలిక్
4) ఏదీకాదు

గ్రూప్-డి ప్రత్యేకం
జనరల్ స్టడీస్

సమాధానాలు

40.3	41.3	42.1	43.2	44.2
45.1	46.4	47.1	48.2	49.1
50.1	51.2	52.1	53.1	54.4
55.4	56.4	57.3	58.3	59.4
60.3	61.3	62.4	63.2	64.4
65.1	66.1	67.2	68.1	69.4
70.2	71.4	72.4	73.3	74.1
75.4	76.1	77.3	78.1	79.4
80.2	81.2			

ఆంజనేయులు,
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్